క్లుప్తంగా

భక్తులకు అన్నసమారాధన



అన్నదాన కార్యక్రమంలో భక్తులు

రాజవొమ్మంగి: మండలకేంద్రంలోని షిర్డీసాయిబాబా ఆలయంలో గురువారం ఉదయం నుంచి ప్రత్యేక పూజలు నిర్వహించారు. మధ్యాహ్నం భక్తుల కోసం అన్నసమారాధన జరిగింది. వందలాదిగా భక్తులు ఆలయానికి వచ్చి బాబాను దర్శనం చేసుకొన్నారు. ప్రత్యేక పూజలు, ప్రార్ధనలు, హారతి తదితర కార్యక్రమాల్లో పాల్గొన్నారు. అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. దీంతో ఆలయం వద్ద సందడి నెలకొంది.

చేతిబోరు పనులు ప్రారంభం



పనులు ప్రారంభిస్తున్న నాయకులు

గూడెంకొత్తవీధి: మొండిగెడ్డ పంచాయతీ గుడివాడలో గురువారం చేతి బోరు పనులు ప్రారంభమయ్యాయి. జల్‌జీవన్ మిషన్ నిధులతో పంచాయతీలో పలుచోట్ల చేతిబోర్లు నిర్మాణంతో పాటు సోలార్ ద్వారా తాగునీటి పథకాలను ఏర్పాటు చేయనున్నట్టు వార్డు సభ్యురాలు నాగేశ్వరరావు తెలిపారు. నాయకులు హరిబాబు, గ్రామపెద్దలు నాగరాజు, రామారావు, అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

ఉపాధి పనుల పరిశీలన



పనులను పరిశీలిస్తున్న ఎంపీడీవో శ్రీనివాసరావు, ఏపీవో రాజు

చింతపల్లి: మండలంలోని కొమ్మంగి పంచాయతీ కేంద్రంలో ఉపాధి పథకం ద్వారా చేపడుతన్న ఫారం పాండ్ పనులను ఎంపీడీవో శ్రీనివాసరావు గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో చేపడుతున్న ఈ చెరువు నిర్మాణ పనులను లక్ష్యం లోగా పూర్తి చేయడానికి చర్యలు చేపట్టాలన్నారు. అదే విధంగా మాస్టర్ వెరిఫికేషన్‌తో పాటు గతంలో చేపట్టిన పనులను పరిశీలించారు.ఫారం పాండ్ పనులను వేగవంతం చేయాలన్నారు. ఏపీవో రాజు పాల్గొన్నారు.

అమ్మవారి ఉత్సవాల పోస్టర్ ఆవిష్కరణ

హుకుంపేట: మండల కేంద్రంలో మోదకొండమ్మ అమ్మవారి ఉత్సవాల పోస్టర్‌ను ఉత్సవ కమిటీ అధ్యక్షుడు పాంగి అనిల్‌కుమార్ ఆధ్వర్యంలో సర్పంచ్ సమిడ వెంకటపూర్ణిమ తదితరులు గురువారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సర్పంచ్ వెంకటపూర్ణిమ మాట్లాడుతు మే 4, 5, 6 తేదీల్లో జరగనున్న మోదకొండమ్మ అమ్మవారి ఉత్సవాలకు భక్తులు తరలివచ్చి వేడుకను విజయవంతం చేయాలని కోరారు. మాజీ జెడ్పీటీసీ కొర్ర కాసులమ్మ, వార్డు సభ్యులు గోవింద్, ఉత్సవ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

జి.మాడుగుల: పాడేరు–జి.మాడుగుల నేషనల్ హైవే పనుల నిమిత్తం స్థానిక 33కెవీ ఫీడర్ నుంచి శుక్రవారం ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 2గంటల వరకు విద్యుత్ సరఫరా నిలుపుదల చేస్తున్నట్టు పాడేరు విద్యుత్ శాఖ ఈఈ ఎ.వి.ఎస్.ఎం.అప్పారావు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. జి.మాడుగుల మండలంలో అన్ని గ్రామాలకు విద్యుత్ సరఫరాకు అంతరాయం ఉంటుందని, వినియోగదారులు గమనించి సహకరించాలని ఆయన కోరారు.

వి.ఆర్.పురం: విద్యుత్ లైన్ల మరమ్మతు పనులు నిమిత్తం శుక్రవారం ఉదయం 8 గంటల నుంచి 12 గంటల వరకు విద్యుత్ సరఫరా ఉండదని, ఈ విషయాన్ని గమనించి వినియోగదారులు సహకరించాలని ఏఈ రాజ్ కుమార్ తెలిపారు.

వాహన తనిఖీలు



గంగవరంలో వాహనాలు తనిఖీ చేస్తున్న పోలీసులు

గంగవరం: మండల కేంద్రంలో ఎస్‌ఐ బి.వెంకటేష్ ఆధ్వర్యంలో గురువారం పోలీసులు విస్తృతంగా వాహనాల తనిఖీలు నిర్వహించారు. ఉదయం నుంచి గంగవరం సెంటర్‌లో వాహనాలు తనిఖీలు చేసి, రికార్డులు పరిశీలించారు. వాహనచోదకులకు రోడ్డు భద్రత నిబంధనలపై అవగాహన కల్పించారు. ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని సూచించారు.



చింతపల్లిలోని వేడుకలో పాల్గొన్న ఎంపీడీవో శ్రీనివాసరావు, ఏవో శ్రీనివాసరావు



సీలేరులో వేడుకలో పాల్గొన్న కార్మికులు



కొయ్యూరులో జెండాకు వందనం చేస్తున్న నేతలు



రంపచోడవరంలో ర్యాలీ నిర్వహిస్తున్న నేతలు



మోతుగూడెంలో నినాదాలు చేస్తున్న నాయకులు

అరుణ పతాక రెపరెపలు

- ఘనంగా మేడే వేడుకలు
- వాడవాడలా కార్మిక జెండాల ఆవిష్కరణ



జీకే వీధిలో జెండాను ఆవిష్కరిస్తున్న సీపీఎం నాయకులు

అరకులోయటౌన్: ప్రపంచ కార్మిక దినోత్సవాన్ని గురువారం ఘనంగా నిర్వహించారు. వాడవాడలా భారీ ర్యాలీలు, మానవహారం చేపట్టారు. వివిధ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, నాయకులు తదితరులు మాట్లాడుతూ కార్మిక హక్కులు, చట్టాల పరిరక్షణకు అందరూ కృషి చేయాలన్నారు. ఎంతోమంది కార్మికుల ప్రాణత్యాగాల ఫలితంగా కార్మికుల హక్కుల సాధనకై , 8 గంటల పనికి విజయసూచికగా మే డే ప్రపంచ వ్యాప్తంగా జరుపుకుంటారన్నారు. కార్మికుల హక్కులు, చట్టాలను ప్రభుత్వాలు అమలు చేయాలని, సమాన పనికి సమాన వేతనం చెల్లించాలన్నారు.



పెదబయలులో కార్మిక జెండాకు సెల్యూట్ చేస్తున్న నాయకులు

కార్మికులకు కట్టుబానిసలుగా మార్చేందుకు కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోడ్‌లను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. కార్మికుల పని సమయం 8 గంటలే అయినప్పటికీ నేటి ప్రభుత్వాలు అదనపు సమయం పనులు చేయించుకుంటున్నారని, పని పెరుగుతున్న వేతనాలు పెరగడం లేదన్నారు. కార్మికుల ఐక్యత వర్ధిల్లాలని నినాదాలు చేశారు. హక్కుల సాధనకు సంఘటితంగా పోరాడుదాం అంటూ ప్రతిన పూనారు. కార్యక్రమానికి అన్ని రంగాల కార్మికులు తరలివచ్చారు.అరకులోయలో జరిగిన కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి ఉమామహేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

పెదబయలు: మండలంలో జరిగిన వేడుకలో నాయకులు రాజమ్మ, రామారావు ,లోయితాస్, మత్స్యరాజు తదితరులు పాల్గొన్నారు.

ముంచంగిపుట్టు: మండలంలో జరిగిన వేడుకలో నాయకులు శంకర్‌రావు,రాజు, శ్రీనివాసమూర్తి, ధర్మారావు, శ్రీను, లక్ష్మీపురం సర్పంచ్ త్రినాథ్ తదితరులు పాల్గొన్నారు.

డుంబ్రిగుడ: మండల కేంద్రంలో జరిగిన వేడుకలో నాయకులు పోతురాజు, గుర్మిసింగ్, సురేష్, చాపరాయి ఇన్‌చార్జి అప్పారావు పాల్గొన్నారు.



అరకులోయలో ర్యాలీ నిర్వహిస్తున్న నాయకులు, కార్మికులు

పాడేరు రూరల్: మండలంలో జరిగిన వేడుకలో నాయకులు చిన్నయ్య పడాల్, సుందర్‌రావు, ముత్యాలమ్మ, గౌరీనాయుడు, అమర్ పాల్గొన్నారు.

గూడెంకొత్తవీధి: మండలంలో జరిగిన వేడుకలో నాయకులు సత్యనారాయణ, బుజ్జిబాబు తదితరులు పాల్గొన్నారు. సీలేరులో సుభాన్, లక్ష్మణరావు , విష్ణుకుమార్ తదితరులు పాల్గొన్నారు.

కొయ్యూరు: మండలంలో జరిగిన వేడుకలో నాయకులు సూరిబాబు, అప్పలనాయుడు పాల్గొన్నారు.

చింతపల్లి: మండలంలో జరిగిన వేడుకలో ఎంపీడీఓ శ్రీనివాసరావు, వ్యవసాయ అధికారి శ్రీనివాసరావు, నాయకులు పోతురాజు, రమణ షేక్ రెహమాన్(బుజ్జి), ధనుంజయ్, కనకవల్లి తదితరులు పాల్గొన్నారు.

రంపచోడవరం/మోతుగూడెం: రంపచోడవరంలో జరిగిన వేడుకలో మంగమ్మ, మట్ల వాణిశ్రీ , శ్రీను, అనసూయ తదితరులు పాల్గొన్నారు. మోతుగూడెంలో ఘనంగా మేడే వేడుకలు జరిగాయి.

అడ్డతీగల: మండలంలో జరిగిన వేడుకలో రాజబాబు తదితరులు పాల్గొన్నారు.

రాజవొమ్మంగి: మండలంలో జరిగిన వేడుకలో నాయకులు రామరాజు, అచ్చారావు, వెంకటలక్ష్మి, కుమారి, రాజుబాబు తదితరులు పాల్గొన్నారు.

వి.ఆర్.పురం: మండలంలో జరిగిన వేడుకలో నాయకులు రాజులు, సంతోష్ కుమార్ , ఎంపీపీ కారం లక్ష్మి, ఎంపీటీసీ పూనెం ప్రదీప్ కుమార్, సర్పంచ్‌లు వెట్టి లక్ష్మి, కారం బుచ్చమ్మ, పంకు సత్తిబాబు, పోడియం శ్రీరామ్మూర్తి, సుందరయ్య, రమేష్, లక్ష్మణరావు, తాతబాబు, రామారావు, వెంకటేశ్వర్లు, మాజీ ఎంపీపీ నాగమ్మ, ప్రకాష్, పాండురాజు, రాజేశ్వరి, రంగమ్మ పాల్గొన్నారు

ఎటపాక: మండలంలోని జరిగిన వేడుకలో నాయకులు స్వర్ణ , నాగేశ్వరరావు, అర్జున్‌దొర, మాధవరావు, ఐవి, రాము, బాలకృష్ణ, నాగరాజు, అజయ్,రాజు తదితరులు పాల్గొన్నారు.



వీ.ఆర్.పురంలో జెండాను ఆవిష్కరిస్తున్న సీపీఎం నాయకుడు రాజులు తదితరులు



చింతూరులో జెండాకు వందనం సమర్పిస్తున్న సీఐటీయూ నాయకులు



గంగవరంలోని వేడుకలో పాల్గొన్న అంగన్‌వాడీలు

కూనవరం: మండలంలోని జరిగిన వేడుకలో నాయకులు బొర్రయ్య, పెంటయ్య, సీతారామయ్య శ్రీను, ఈశ్వర్లు, సుధారాణి, కన్నారావు పాల్గొన్నారు.

వై.రామవరం: మండలంలోని జరిగిన వేడుకలో నాయకులు శాంతి రాజు, బేబిరాణి, , వీరలక్ష్మి, బుల్లెమ్మ, అమ్మాని, రాజులమ్మ రామలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

గంగవరం : మండలంలోని జరిగిన వేడుకలో నాయకులు కె.రాణి , నాగదేవి, వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

చింతూరు: మండలంలోని జరిగిన వేడుకలో సురేష్, వెంకట్, లక్ష్మణ్ , దూలయ్య తదితరులు పాల్గొన్నారు.



ముంచంగిపుట్టులో ర్యాలీ నిర్వహిస్తున్న నాయకులు, కార్మికులు



డుంబ్రిగుడలో జెండాను ఆవిష్కరిస్తున్న నాయకులు



పాడేరులో ర్యాలీ చేస్తున్న కార్మిక సంఘాల నాయకులు



గన్నవరంలో నినాదాలు చేస్తున్న నాయకులు



కూనవరంలో జెండా ఎగురవేస్తున్న నాయకులు

ఈదురు గాలుల బీభత్సం

రాజవొమ్మంగి: స్థానిక ఎంపీపీ కార్యాలయంలో గల వ్యవసాయశాఖకు చెందిన పాత గోడౌన్‌పై బుధవారం రాత్రి వీచిన ఈదురు గాలులకు భారీ చెట్టు కూలిపోయింది. దీంతో గోడౌన్ పూర్తిగా దెబ్బతింది. గౌడౌన్‌లో రైతులకు పంపిణీ చేయాల్సిన వరి వంగడాల కిట్లు ఉన్నాయి. గోదాము దెబ్బతినడంతో ఆయా కిట్‌లను భద్రపరిచేందుకు అధికారులు చర్యలు తీసుకుంటున్నారు.

కొయ్యూరు: జిల్లాలో పలుచోట్ల బుధవారం రాత్రి భారీ ఈదురుగాలులతో వర్షం కురిసింది. ఇందులో భాగంగా కొయ్యూరు మండలంలోని వీచిన ఈదురుగాలులకు బీఎస్ఎన్ఎల్ తీగలు తెగిపడడంతో బ్రాండ్‌బ్యాండ్ సేవలకు అంతరాయం కలిగింది. దీంతో వివిధ కార్యాలయాల్లో పనులు స్తంభించాయి. మండలంలో బుధవారం రాత్రి భారీ వర్షంతో పాటు ఈదురుగాలులు వీచాయి. ఈ కారణంగా పలుచోట్ల విద్యుత్ సరఫరాకు అంతరాయం కలిగింది. బీఎస్ఎన్ఎల్ సిబ్బంది సాంకేతిక సేవలు పునరుద్ధరించేందుకు చర్యలు చేపట్టారు.



రాజవొమ్మంగిలో వ్యవసాయ శాఖ గొడౌన్‌పై కూలిన మామిడి చెట్టు

ఇసుక అక్రమ రవాణా అరికట్టాలని వినతి

ఎటపాక: గోదావరి నది నుంచి ఇసుకను అక్రమంగా రవాణా చేస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతూ ఎటపాక, కన్నాయిగూడెంలోని పీసా గ్రామ కమిటీ సభ్యులు గురువారం తహసీల్దార్ సుబ్బారావుకు వినతిపత్రం అందజేశారు. ఉచిత ఇసుక విధానానికి విరుద్ధంగా చింతలగూడెం, చంద్రంపాలెంలో ఇసుక, మట్టి అక్రమ నిల్వలు చేసి సరిహద్దు రాష్ట్రాల్లో విక్రయిస్తున్నట్టు వినతిలో పేర్కొన్నారు. సిబ్బంది కొరత, పూర్తిస్థాయిలో రక్షణ లేదని, ఇసుక అక్రమ రవాణా సమస్యను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి చర్యలు తీసుకుంటామని తహసీల్దార్ తెలియజేసినట్టు పీసా కమిటీ సభ్యులు చెప్పారు. వినతిపత్రం ఇచ్చిన వారిలో కన్నాయిగూడెం ఉప సర్పంచ్ గుండె మునెమ్మ, పీసా కమిటీ ఉపాధ్యక్షుడు సరియం రాంబాబు, కార్యదర్శి పూనెం సురేష్, తుర్రం అర్జున్, గొల్లపల్లి శివబాబు, కట్ట సుబ్బయ్య, ముత్తయ్య, వీరస్వామి తదితరులున్నారు.



తహసీల్దార్ సుబ్బారావుకు వినతిపత్రం ఇస్తున్న పీసా కమిటీ సభ్యులు

మన్యం బంద్‌ను విజయవంతం చేయండి



చింతపల్లిలో మాట్లాడుతున్న ఎంపీపీ అనూషాదేవి, జెడ్పీటీసీ పోతురాజు




చింతూరులో మన్యం బంద్‌పై ప్రచారం చేస్తున్న ఆదివాసీ సంఘాల నాయకులు

చింతపల్లి/కొయ్యూరు/చింతపల్లి/సీలేరు: గిరిజన ప్రాంతాల్లో ప్రత్యేక డీఎస్సీ సాధనకై నిరుద్యోగ యువత ఆధ్యర్యంలో శుక్రవారం నిర్వహించ తలపెట్టిన మన్యం బంద్‌కు తమ వైఎస్సార్‌సీపీ సంపూర్ణ మద్దతును ఇస్తుందని చింతపల్లి ఎంపీపీ కోరాబు అనూషాదేవి, జెడ్పీటీసీ సభ్యుడు పోతురాజు బాలయ్య, డుంబ్రిగుడలో ఎంపీపీ ఈశ్వరి, కొయ్యూరులో వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు బిడిజన అప్పారావులు చెప్పారు. వారు గురువారం విలేకరులతో మాట్లాడారు. కూటమి ప్రభుత్వం చేసిన డీఎస్సీ ప్రకటనతో గిరిజనులకు పూర్తిగా అన్యాయం జరిగిందన్నారు. జీఓ నంబరు 3 పునరుద్ధరణ చేయకపోవడం వల్ల గిరిజనులకు రిజర్వేషన్ వర్తించక అన్యాయం అయ్యారన్నారు. గిరిజన ప్రాంత నిరుద్యోగుల కోసం ప్రత్యేక డీఎస్సీని ప్రకటించాలని ఇందుకోసం రాజకీయాలకు అతీతంగా తాము పోరాడతామన్నారు. శుక్రవారం తలపెట్టిన మన్యం బంద్‌కు తాము సంపూర్ణ మద్దతు ఇవ్వడమే కాకుండా అన్ని విధాలా తాము అండగా ఉంటామని ఎంపీపీ అనూషాదేవి, జెడ్పీటీసీ బాలయ్యలు అన్నారు. బంద్‌కు అన్ని వర్గాల వారు సహకరించాలని వారు కోరారు. గిరిజన అభ్యర్థులకు ప్రత్యేక డీఎస్సీ ఉత్తర్వులు జారీకి ప్రభుత్వం చర్యలు చేపట్టాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం చేపడుతున్న మన్యం బంద్‌ను విజయవంతం చేయాలని సీపీఎం మండల కార్యదర్శి ధనుంజయ్, గిరిజన సంఘం మండల కార్యదర్శి చిరంజీవిపడాల్, సీలేరులో డీఎల్‌వో ప్రధాన కార్యదర్శి మనోజ్‌కుమార్ పిలుపునిచ్చారు.



చింతపల్లిలో డిమాండ్ చేస్తున్న నాయకులు



డుంబ్రిగుడ ఎంపీపీ, ఈశ్వరి

హోరాహోరీగా క్రికెట్ టోర్నీ



బెస్ట్ బ్యాట్‌మెన్స్‌కు బహుమతి ఇస్తున్న నిర్వాహకులు

చింతపల్లి: చింతపల్లిలో వేసవి క్రికెట్ టోర్నీ పోటీలు సందడిగా జరుగుతున్నాయి. అంతర్రాష్ట్ర యూనిటీ కప్ చింతపల్లి సీజన్–3 పేరిట జరుగుతున్న ఈ పోటీల్లో పలు మండలాల నుంచి అధిక సంఖ్యలో క్రికెట్ జట్లు హాజరయ్యాయి. గురువారం జరిగిన పోటీల్లో సుమారు 40 జట్లు పాల్గొన్నట్టు నిర్వాహకులు తెలిపారు. హోరాహోరీగా సాగుతున్న క్రికెట్ పోటీలతో చింతపల్లిలో సందడి నెలకొంది.

6న పీసా మండల కమిటీ ఎన్నిక



ఎంపీడీవో బాపన్నదొర

వై.రామవరం: స్థానిక సచివాలయం వద్ద పీసా మండల కమిటీ ఈనెల 6న నిర్వహించనున్నట్టు ఎంపీడీవో కె.బాపన్నదొర చెప్పారు. గ్రామంలోని ఓటర్లు అందరూ స్పందించి, ఈ ఎన్నికకు ఆరోజు ఉదయం 9గంటలకు తప్పనిసరిగా హాజరై, ఎన్నిక కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన కోరారు. అధికారులు, సచివాలయ సిబ్బంది తప్పనిసరిగా హాజరుకావాలని ఎంపీడీవో కోరారు.

నేటి నుంచి ఉచిత యోగా శిక్షణ

దేవరాపల్లి: జిల్లా క్రీడా ప్రాధికార సంస్థ ఆధ్వర్యంలో శుక్రవారం నుంచి ఈ నెల 31 వరకు దేవరాపల్లిలో ఉచిత యోగా శిక్షణ తరగతులను నిర్వహించనున్నట్టు యోగా గురువు నగేష్ తెలిపారు. దేవరాపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రాంగణంలో ఉదయం 6.30 నుంచి 7.30 గంటల వరకు, సాయంత్రం 4.30 నుంచి 5.30 గంటల వరకు యోగా, ధ్యానం, ప్రాణాయామం వంటి అంశాలపై శిక్షణ ఇవ్వనున్నట్టు పేర్కొన్నారు.

టెన్త్ ఫెయిలైన విద్యార్థులకు ప్రత్యేక తరగతులు

కొయ్యూరు: టెన్త్ ఫెయిలైన విద్యార్థులకు ప్రత్యేక శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నామని, అవసరమైన వారు హాజరుకావాలని ఏటీడబ్ల్యూవో క్రాంతి కుమార్ కోరారు. స్థానిక ఆశ్రమ పాఠశాల–2, రాజేంద్రపాలెంలోని బాలికల ఆశ్రమ పాఠశాలలోను శిక్షణ తరగతులను ఏర్పాటు చేశారు. హెచ్‌ఎంలతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఆశ్రమ పాఠశాలల్లో 41 మంది విద్యార్థులు పది పరీక్షలో ఫెయిలయ్యారైనట్టు చెప్పారు. వారిలో ప్రస్తుతం 16 మంది బాలికలు, 11 మంది బాలురు ప్రత్యేక శిక్షణ తరగతులకు హాజరవుతున్నట్టు తెలిపారు. మిగిలిన వారు ప్రత్యేక తరగతులకు సద్వినియోగం చేసుకునేలా చూడాలని హెచ్‌ఎంలను తెలిపారు.

క్రికెట్ టోర్నీ పోస్టర్ ఆవిష్కరణ



పోస్టర్లను ఆవిష్కరిస్తున్న నిర్వాహకులు

కొయ్యూరు: అల్లూరి సీతారామరాజు వర్ధంతిని ఈనెల 7న నిర్వహించనున్న నేపథ్యంలో జిల్లా స్థాయి క్రికెట్ పోటీలను మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయం వద్ద ఉన్న గ్రౌండ్‌లో నిర్వహించనున్నారు. ఇందులో భాగంగా రాజేంద్రపాలెంలోని అల్లూరి విగ్రహం వద్ద టోర్నీ నిర్వాహకులు పోటీల పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా నిర్వాహకులు నూకరాజు, చిరంజీవి, సురేష్, సోమన్నదొరలు మాట్లాడుతూ టోర్నీలో మొదటి బహుమతిగా రూ.50వేలు, ట్రోఫీ, ద్వితీయ బహుమతిగా రూ.30, ట్రోఫీ అందజేయనున్నట్టు తెలిపారు. పోటీల్లో పాల్గొనేందుకు ప్రవేశ రుసుము రూ.2500 చెల్లించాల్సి ఉంటుందని, ముందుగా వెయ్యి రూపాయలు చెల్లించి టీమ్ పేరు నమోదు చేసుకోవచ్చన్నారు. ఈనెల 4న టీమ్‌లకు సంబంధించి డ్రా తీస్తామన్నారు. మరిన్ని వివరాలకు 7288093041 నంబర్‌కు సంప్రదించాలన్నారు.మంప మాజీ ఎంపీటీసీ శివరామరాజు, రాజేంద్రపాలెం సర్పంచ్ పి.సింహాచలం తదితరులు పాల్గొన్నారు.

క్రీడలతో ఉజ్వల భవిష్యత్తు

చింతూరు: మండలంలోని కుమ్మూరలో నిర్వహిస్తున్న మెగా క్రికెట్ టోర్నమెంట్‌ను ప్రముఖ ఆయుర్వేద వైద్యుడు జమాల్‌ఖాన్, ఎస్‌ఐ రమేష్, గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్రీడలతో ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని, గ్రామీణ ప్రాంత యువతలో దాగి ఉన్న క్రీడాప్రతిభను వెలికితీసేందుకు ఇటువంటి పోటీలు ఎంతగానో ఉపయోగపడతాయన్నారు.క్రీడలు యువతను దురలవాట్లకు దూరంగా ఉంచుతాయని, క్రీడాకారులంతా క్రీడాస్ఫూర్తితో ఆడాలని వారు సూచించారు. టోర్నమెంటు నిర్వహణకు జమాల్‌ఖాన్ చారిటబుల్ ట్రస్ట్ తరఫున రూ.50 వేలను జమాల్‌ఖాన్ అందజేశారు. నారాయణ, రాము, దినేష్, హరి, రియాజ్, రసూల్, సాల్మన్‌రాజు పాల్గొన్నారు.



టోర్నమెంట్ కప్‌ను ఆవిష్కరిస్తున్న జమాల్‌ఖాన్

తారెత్తిస్తున్న ఎండలు



ఎండ వేడితో చెట్టు నీడలో గిరిజనులు

ముంచంగిపుట్టు: మండలంలో ఎండలు తారెత్తిస్తున్నాయి.రాత్రిపూట వర్షం పడి ఉదయం పూట ఎండ మంటలు పుట్టిస్తుంది. ఎండవేడి తాళలేక గురువారం మండల కేంద్రవాసులు విలవిలలాడుతున్నారు.ఉక్కపోతతో పిల్లలు, వృద్ధులు ఇబ్బందులు పడుతున్నారు. పనుల నిమిత్తం బయటకు వచ్చిన వారంతా గొడుగుల నీడలో రాకపోకలు చేస్తున్నారు. మధ్యాహ్నం ఎండతో ముంచంగిపుట్టులో రోడ్లన్నీ నిర్మానుష్యంగా దర్శనమిస్తున్నాయి. ఎండతో శీతలపానీల వ్యాపారం జోరుగా జరుగుతుంది. కొబ్బరిబొండాలకు డిమాండ్ నెలకొంది. మారుమూల ప్రాంతాల గిరిజనులు ఎండవేడితో చెట్ల నీడలోకి వెళ్లి సేద తీరుతున్నారు.